www.aksharadarbar.com
సోమవారం 28, అక్టోబర్ 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :224 | పేజీలు : 04 | వెల : 05

రెవెన్యూశాఖలో ప్రక్షాళన

జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి

- భారీగా బదిలీలు
- 70 మంది ఆఫీసర్లకు స్థానచలనం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 20 మంది అధికారులు...

02

13 మంది ఐఏఎస్‌ల బదిలీ

- ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ శాంతికుమారి
- ఒకే రోజు పెద్ద సంఖ్యలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతోపాటు కలెక్టర్లు ట్రాన్స్‌ఫర్..
- రాజకీయవర్గాల్లో చర్చనీయాంశం

03

పీసీసీ కార్యవర్గం

కూర్పుపై కసరత్తు!

సమర్థవంతమైన నాయకత్వం కోసం వడపోత

- కీలక పదవుల కోసం ఆశావహుల మధ్య పోటాపోటీ..
- వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో మానుకోట ఎంపీ బలరాంనాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని..?
- ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని నిర్ణయం
- ఎంపీ, ఎమ్మెల్యేను వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులుగా నియమించాలని యోచన..!
- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మరి కొందరు సీనియర్లకు స్థానం దక్కే ఛాన్స్
- మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే కొత్త కార్యవర్గం

02

టీపీసీసీ కార్యవర్గం ఎంపికపై ఏఐసీసీ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో సమర్థవంతమైన కార్యవర్గం కోసం కసరత్తు జరుగుతోంది. మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే కొత్త కార్యవర్గం ఏర్పాటు కావొచ్చనే సంకేతాలు అందుతున్నాయి. దీంతో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం దక్కని నేతలు, నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న సీనియర్లు టీపీసీసీలో స్థానం కోసం పోటీ పడుతున్నారు. పార్టీలోని తమ గాడ్‌ఫాదర్ల ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ అయినందున ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యేను వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులుగా నియమించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను పార్టీలోని పలువురు ముఖ్య నేతలు ఆశిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డితో పాటు మరికొందరు నేతలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

ఇసుక దొంగలపై కొరడా!

- డంపింగ్ చేస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు
- ఓనర్, డ్రైవర్ పై కేసులు నమోదు
- అర్ధరాత్రి ఇసుక దొంగలపై 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షర దర్బార్ ఎఫెక్ట్

04

కొత్తగా 26 యూడీఏలు

- ఉమ్మడి జిల్లాలో జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి
- ఉత్తర్వులు విడుదల

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 26 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (యూడీఏ)లను ప్రకటించింది. ఆదిలాబాద్, జోగులాంబ గద్వాల, కాగజ్నగర్, కామారెడ్డి, కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, నాగర్ కర్నూల్, నిర్మల్, నిజామాబాద్, శాతవాహన, సిద్దిపేట, స్తంభాద్రి, సూర్యాపేట, వికారాబాద్, వీటీఏడీఏ, వనపర్తి, జనగామ, నారాయణపేట, జగిత్యాల, మెదక్, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సంగారెడ్డి, నల్గొండ నీలగిరి యూడీఏలను ప్రకటిస్తూ రాత్రి ఉత్తర్వులు విడుదల చేసింది.

డీల్ @ రూ.2 లక్షలు..!!

03



- రెవెన్యూ లో ఓ అధికారి కార్యలీలలు
- ప్రభుత్వ భూమిని అప్పగించే ప్రయత్నం
- దళిత ఉద్యోగులపై కక్ష్య సాధింపులు

ఆయనో బాధ్యత కల్గిన ఆఫీసర్. కానీ కాసులకై అడ్డదారులు తొక్కుతూ తన ఉద్యోగ ధర్మాన్ని చిన్నతనం చేసుకుంటున్నాడు. ఈయన గారినే ఆదర్శంగా తీసుకుంటున్న తోటి ఉద్యోగులు సైతం మీడియేటర్లుగా ఉంటూ సెటిల్మెంట్స్ చేస్తున్నారు. కాటారం మండల కేంద్రంగా రెవెన్యూలో ఓ ఉద్యోగి బాహటంగానే దందాలకు తెరలేపుతున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతున్నది. ప్రభుత్వ భూమి విషయంలో రూ.2లక్షలను డీల్ కుదుర్చుకుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కార్యమెల్లదీస్తున్నట్లు తోటి ఉద్యోగులే చెవులు కొరుక్కుంటున్నారు.

- అక్షర దర్బార్, కాటారం

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పీసీసీ కార్యవర్గం

కూర్పుపై కసరత్తు!

- సమర్థవంతమైన నాయకత్వం కోసం వడపోత
- కీలక పదవుల కోసం ఆశావహుల మధ్య పోటాపోటీ..
- వర్కింగ్ ప్రసిడెంట్ రేసులో మానుకోట ఎంపీ బలరాంనాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని..?
- ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని నిర్ణయం
- ఎంపీ, ఎమ్మెల్యేను వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులుగా నియమించాలని యోచన..!
- ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మరి కొందరు సీనియర్లకు స్థానం దక్కే ఛాన్స్
- మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే కొత్త కార్యవర్గం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి:
టీపీసీసీ కార్యవర్గం ఎంపికపై ఏఐసీసీ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో సమర్థవంతమైన కార్యవర్గం కోసం కసరత్తు జరుగుతోంది. మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే కొత్త కార్యవర్గం ఏర్పాటు కావొచ్చనే సంకేతాలు అందుతున్నాయి. దీంతో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిత్వం దక్కని నేతలు, నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న సీనియర్లు టీపీసీసీలో స్థానం కోసం పోటీ పడుతున్నారు. పార్టీలోని తమ గాడ్‌ఫాదర్ల ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీసీ అయినందున ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యేను వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులుగా నియమించాలని పార్టీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ పదవులను పార్టీలోని పలువురు ముఖ్య నేతలు ఆశిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రేసులో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డితో పాటు మరికొందరు నేతలు ఉన్నట్లు

ప్రచారం జరుగుతోంది.
ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి కూడా పలువురు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వర్కింగ్ ప్రసిడెంట్ పదవి కోసం ఎస్టీ కోటాలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఓసీ నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్లు తెరపైకి వచ్చినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాకు చెందిన మరి కొందరు నేతల పేర్లు కూడా ఈ రేసులో వినిపిస్తున్నాయి. సామాజిక సమతుల్యత, హైకమాండ్ ఆదేశాల దరిమిలా ఉమ్మడి వరంగల్ జిల్లాకు వర్కింగ్ ప్రసిడెంట్ పదవి దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పేర్లపై పార్టీలో చర్చ జరుగుతున్నట్లు తెలిసింది.

- సామాజిక సమతుల్యత పాటిస్తూ ..

కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకునేందుకు టీపీసీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే జిల్లాల నాయకులతో అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమీక్షలు నిర్వహించారు. మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన వెంటనే పీసీసీ కొత్త కార్యవర్గం ఏర్పాటు చేయాలని అధిష్ఠానం నుంచి సంకేతాలు అందడంతో ఆ దిశగా కార్యాచరణ ముమ్మరం చేశారు. ఈసారి పరిమిత సంఖ్యలోనే కార్యనిర్వాహక అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి పదవులుంటాయని ఇప్పటికే ప్రకటించారు. కాగా పీసీసీ కొత్త కార్యవర్గం ఏర్పాటుపై అధిష్టానం పలు సూచనలు చేసినట్లు సమాచారం. గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన యువ నేతలకు, టికెట్లు పొందని వారికి, క్షేత్రస్థాయిలో చురుగ్గా ఉన్నవారికి చోటు కల్పించాలని అగ్రనేతలు సూచించినట్లు తెలిసింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ముగిసేనాటికి తెలంగాణలో పీసీసీ కార్యవర్గంలోని పదవులకు అన్ని జిల్లాలకు చెందిన నేతల పేర్లతో ప్రతిపాదనలు పంపాలని అధిష్టానం ఇప్పటికే ఆదేశించింది. అన్ని జిల్లాలు, అన్ని సామాజికవర్గాలకు పదవులు దక్కేలా చూడాలని, ఏ ఒక్క వర్గానికో లేక ఏ ఒక్క ప్రాంతానికో అధిక ప్రాధాన్యత ఇచ్చారని విమర్శలు రాకుండా జాగ్రత్త పడాలని స్పష్టం చేసింది. దీంతో సామాజిక సమతుల్యత పాటిస్తూ పీసీసీ కార్యవర్గ పదవులకు నేతలను ఎంపిక చేసేందుకు పీసీసీ కసరత్తు చేస్తున్నది.

- ఆ మూడు వర్గాలకూ...

గతంలో పీసీసీ కార్యవర్గం జంబో జట్టులా ఉండేది. కానీ ఈసారి పరిమిత సంఖ్యలో ఏర్పాటు చేయాలన్న యోచనలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీపడ్డ వారిలో కొందరికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు ఇచ్చి సంతృప్తి పరిచే అవకాశం కనిపిస్తోంది. మహేష్ కుమార్ గౌడ్ బీసీ అయినందువల్ల ఎస్సీ, ఎస్టీ, ఓసీ వర్గాలకు ఒక్కో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు సమాచారం. అన్ని సామాజికవర్గాల నుంచి 12 నుంచి 15 మందిని ఉపాధ్యక్షులుగా, మరో 40 నుంచి 50 మందిని ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయనున్నారు. కార్యదర్శులు ఇతర పదవులపై ఆసక్తి కనపరుస్తున్న వారి పేర్లను జిల్లాలవారీగా సేకరిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్చార్జి మంత్రుల అభిప్రాయాల మేరకు పార్టీ కోసం కష్టపడుతున్న నేతల పేర్లను సేకరించే పనిలో బిజీగా ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది పేర్ల జాబితాను ఖరారు చేసి మహారాష్ట్ర ఎన్నికలు ముగిసిన తర్వాత అధిష్టానానికి పంపేందుకు పీసీసీ కసరత్తు చేస్తోంది. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యేను వర్కింగ్ ప్రెసిడెంట్, ఉపాధ్యక్షులుగా నియమించాలని హైకమాండ్ యోచిస్తున్నట్లు సమాచారం.

- డీసీసీలను మార్చే అవకాశం ..

ఇక పీసీసీ కొత్త కార్యవర్గంతోపాటు డీసీసీలకు కొత్త కమిటీలు ఏర్పాటుచేయాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. జిల్లాల వారీగా డీసీసీ అధ్యక్షులు ఎక్కవ మంది చురుగ్గా లేరని పీసీసీ భావిస్తోంది. ఎక్కువ మందిని మార్చాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన నాయకులు లేని చోట్ల ఎమ్మెల్యేలనే జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించనున్నట్లు సమాచారం. అన్ని జిల్లాల నుంచి సమాచారం తెప్పించుకున్న మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర సీనియర్లతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. పీసీసీ, డీసీసీ అధ్యక్షుల ఎంపికపై మహారాష్ట్ర ఎన్నికల తర్వాత పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

పశ్చిమ అభివృద్ధిపై సమీక్షా సమావేశం

హాజరైన మేయర్, కలెక్టర్ ప్రావీణ్య,

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై కుడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లవారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. చాలా వరకు పనులు పూర్తి కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రకాళీ బండ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని, బొందివాగు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మహా నగరంలో మున్సిపల్ జవాన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే పనిచేయని సానిటరీ ఇన్స్పెక్టర్లను, జవాన్లు తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని పలు జంక్షన్లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలని, గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాల్లో వెడల్పు చేయాలిన మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ, స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ, కుడా అధికారులు, దేవాదాయశాఖ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూశాఖలో భారీగా బదిలీలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆయన పుట్టిన రోజునే ఏకంగా 70 మంది డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. 47 మంది డిప్యూటీ కలెక్టర్ల, 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు స్థానచలనం కలిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు ట్రాన్స్‌ఫర్ అయ్యారు. కాగా ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీలపై మంత్రి పొంగులేటికి మొర పెట్టుకున్నారు. ఈనేపథ్యంలోనే ఒకేసారి పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూసేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. కొందరికేమో వారు కోరుకున్న సీట్లు రాలేదు. మరికొందరికీ వారు ఆశించని విధంగా ప్రాధాన్యత కలిగిన డివిజన్లకు

బదిలీ కావడం గమనార్హం. వెయిటింగ్‌లోని పది మంది ఆర్డీవోలకు కూడా పోస్టింగ్స్ లభించాయి. డిప్యూటీ కలెక్టర్లు ఎల్.రమేష్, ఎన్. ఆనంద్ కుమార్, హన్మనాయక్ కు ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు. వారిని రెవెన్యూ శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈమేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉమ్మడి జిల్లాలో బదిలీ వివరాలు

పేరు ప్రస్తుతం బదిలీ స్థానం

1. పీ అశోక్‌కుమార్ నారాయణపేట – భూపాలపల్లి
2. సీ మహేందర్‌జీ ములుగు – మహబూబాబాద్
3. ఎం డేవిడ్ మహబూబాబాద్ – ములుగు
4. విజయలక్ష్మి జీడబ్ల్యూఎంసీ సెక్రటరీ – డీఆర్వో వరంగల్
5. వెంకట మాధవరావు డీఆర్వో షాద్‌నగర్ – మహ–బాద్
6. కే శ్రీనివాస్ డీఆర్వో వరంగల్ – ఎస్‌డీసీ రంగారెడ్డి
7. రాథోడ్ రమేశ్ వెయిటింగ్ – హన్మకొండ ఆర్డీవో
8. ఎన్ వెంకటేశ్ ఆర్డీవో హన్మకొండ – ములుగు
9. పీ ఉమారాణి సివిల్ సప్లై – నర్సంపేట ఆర్డీవో
10. కే సత్యపాల్‌రెడ్డి ఆర్డీవో ములుగు – వరంగల్
11. కే గోపిరామ్ ఎస్‌డీసీ రంగారెడ్డి – జనగామ ఆర్డీవో
12. జీ గణేష్ ఆర్డీవో ఖమ్మం – తొర్రూరు
13. జీ నరసింహారావు ఆర్డీవో తొర్రూరు – ఖమ్మం
14. ఎస్ రాజు ఆర్డీవో జహీరాబాద్ – మహబూబాబాద్
15. ఎన్ రవి ఆర్డీవో నల్గొండ – స్పెషల్ కలెక్టర్ వరంగల్, హన్మకొండ
16. కే శంకర్‌కుమార్ హన్మకొండ – ఎస్‌డీసీ మేడ్చల్
17. డీ కొమురయ్య ఆర్డీవో జనగామ – సివిల్ సప్లై హన్మకొండ
18. కే కృష్ణ నర్సంపేట – ఎస్‌డీసీ కుడా
19. సీహెచ్ వెంకటేశ్వర్లు వనపర్తి – ఎస్‌డీసీ భూపాలపల్లి
20. అలివేలు మహబూబాద్ ఆర్డీవో – జీడబ్ల్యూఎంసీ సెక్రటరీ (డిప్యూటేషన్)



డీల్@ రూ.2 లక్షలు..!

రెవెన్యూ లో ఓ అధికారి కార్యలీలలు
ప్రభుత్వ భూమిని అప్పగించే ప్రయత్నం
దళిత ఉద్యోగులపై కక్ష్య సాధింపులు

అక్షర దర్బార్,కాటారం : ఆయనో బాధ్యత కల్గిన ఆఫీసర్.అందుకు తగ్గట్లుగానే బాధ్యతగా ఉండాల్సింది ఉండగా కాసులకై అడ్డదారులు తొక్కుతూ తన పదవిని చిన్నతనం చేసుకుంటున్నాడు.ఈ క్రమంలో ఆయన గారినే ఆదర్శంగా తీసుకుంటున్న తోటి ఉద్యోగులు సైతం మీడియేటర్లుగా ఉంటూ సెటిల్మెంట్స్ చేస్తున్నారు.కాటారం మండలకేంద్రంగా రెవెన్యూలో ఓ ఉద్యోగి బహాటంగానే దందాలకు తెరలేపుతున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారుతున్నది.ప్రభుత్వ భూమి విషయంలో రూ.2లక్షలను డీల్ కుదుర్చుకుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు కార్యమెల్లదీస్తు న్నట్లు తోటి ఉద్యోగులే చెవులు కొరుక్కుంటున్నారు.అంతే కాకుండా తోటి ఉద్యోగులను విభజించి పాలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో కొందరు ఉద్యోగులు సదరు ఉద్యోగి ఆగడాలను కక్క లేక మింగలేక వారిలో వారే మదనపడుతున్నట్లు తెలుస్తోంది.మరి కొందరైతే చేసేదేం లేక నిస్సహాయ స్థితిలో ఆయన గారి బదిలీకై అంతా దేవుడి మీదనే భారమని గుళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నట్లు బయట టాక్ వినిపిస్తోంది.

ప్రభుత్వ భూమిని అప్పగించే ప్రయత్నం

కాటారం మండలం దామెరకుంట పరిధిలో ఓ ప్రభుత్వ భూమి ఉండగా సదరు రెవెన్యూ అధికారి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.సదరు ప్రభుత్వ భూమిని అప్పటి ప్రభుత్వం నిరుపేద దళితులకు కేటాయించినట్లు సమాచారం.ఆ దళితులు ఆ ప్రభుత్వ భూముల్లో జీవించేందుకు నిరాకరించడంతో తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది.ఈ క్రమంలో సదరు ప్రభుత్వ భూమిని రైతు వేదిక కోసమని 10 గుంటలు కేటాయించగా నిర్మాణం సైతం పూర్తి చేసుకుంది.సుమారు 4 గుంటల మేర స్థలం మిగిలుండగా దానిపై కొందరు కబ్జాదారుల కన్నుపడింది.వెంటనే సదరు అధికారిని సంప్రదించిన ఆ వ్యక్తులు భూమి మా పేరుపై చేయాలని కోరగా అందుకు ప్రయత్నాలు మెదలుపెట్టినట్లు తెలుస్తోంది.ఇందుకోసం రూ.2లక్షలు ముట్టజెప్పగా పనైపోయాక మిగతా అమౌంట్ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వినిపిస్తోంది.ఈ నేపథ్యంలోనే సదరు ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు జరిగిన అడ్డుకోవద్దని కార్యాయంలో పనిచేస్తున్న అధికారులకు ఆర్డర్ వేసినట్లు సమాచారం.

దళిత ఉద్యోగులపై కక్ష సాధింపులు

రెవెన్యూ కోసమే రెవెన్యూ లో పనిచేస్తున్న ఆ అధికారిలో ఇంకో కోణం దాగి ఉన్నట్లు తెలుస్తోంది.ఆ కోణమే క్యాస్ట్ ఫీలింగని ..ఆ కార్యాలయంలో పనిచేస్తున్న తోటి దళిత ఉద్యోగులపై కక్ష సాధింపులకు పాల్పడుతారనే టాక్ ఉంది.కార్యాలయంలో అందరి ముందే దళిత ఉద్యోగులను ఏరా..పోరా అంటూ దుర్భాషలాడుతాడని వినిపిస్తోంది.కింది స్థాయి ఉద్యోగులతో పాటు దళిత ఉద్యోగుల పట్ల వేధింపులకు దిగుతూ రాక్షసానందం పొందుతాడని తోటి ఉద్యోగులే గుసగుసలాడుతున్నారు. ఎవరకైనా చెప్పుకుంటే మరింత కక్ష సాధింపులకు దిగుతాడనే భయంతో ఎవరికి చెప్పుకోలేక వారిలో వారే బిక్కుబిక్కుమంటూ ఉద్యోగాలు చేస్తున్నట్లు సమాచారం.అయితే ఆ రెవెన్యూ ఆఫీసర్ లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతుండగా అక్షర దర్బార్ పత్రికలో ఎక్స్ క్లూజివ్ గా రోజుకో కథనాలు వెలువడనున్నాయి.

వేగం పెంచండి

- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
- టీపీఎస్ లతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై సమీక్ష

అక్షరదర్బార్, వరంగల్: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని వరంగల్ బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని, టీపీఎస్ లు వారి పరిధిలోని వార్డు అధికారులకు ఆయా వార్డుల వారిగా విభజన చేసి దరఖాస్తులను అందజేసి రోజు వారీ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాలను చేరుకునేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సీఎంహెచ్ ఓ డా. రాజిరెడ్డి, హెచ్ ఓ రమేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్ లింగం, ఇంఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎంహెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు .

పెండింగు బకాయిలు విడుదల చేయాలి

ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా

అక్షర దర్బార్,మహాదేవపూర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు సంబంధించిన స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంటును విడుదల చేయాలని సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న రూ.7800 కోట్ల ఫీజు రియంబర్స్ మెంటు, స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని తెలిపారు. కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తేనే సర్టిఫికెట్లు జారీ చేస్తామని స్పష్టం చేసుత్న్నాయని పేర్కొన్నారు. వెంటనే నిధులను విడుదల చేయాలని లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో ఏబీవీపీ నగర అధ్యక్షుడు సంజయ్, శ్రీకాంత్, ప్రకాష్, రాజ్ కుమార్, రంజిత్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగని పత్తి మిల్లుల దందా

- గ్రామాల్లో దళారీలను ఏర్పాటు చేసుకున్న జిన్నింగ్ మిల్లుల నిర్వాహకులు
- బస్తాలతోనే పత్తిని కొంటున్న జిన్నింగ్ మిల్లులు..
- పట్టించుకోని అధికారులు

అక్షర దర్బార్, పరకాల: పత్తి కొనుగోలు లేక పరకాల వ్యవసాయ మార్కెట్ బోసి పోతుంది. పరకాల పట్టణం చుట్టుపక్కల ఉన్న గ్రామాల రైతులు తమ పత్తిని అమ్ముకునేందుకు పరకాల వ్యవసాయ మార్కెట్ కు రావాల్సి ఉండగా పత్తి మిల్లుల యజమానులు గ్రామాల్లో వాహన డ్రైవర్లను ఏజెంట్లుగా నియమించుకొని నేరుగా పత్తి తమ మిల్లులకే వచ్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసుకున్నారు. పరకాలలో మూడు జన్నింగ్ మిల్లులు ఉంటే అందులో హనుమాన్ జిన్నింగ్ మిల్లు తమ దళారుల ద్వారా నేరుగా యూరియా బస్తాలతో పత్తిని కొనుగోలు చేస్తుంది. ఇలా చేయొద్దని ఒక వారం రోజుల క్రితం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీక్ష సమావేశం ఏర్పాటు ద్వారా మిల్లులో యజమానులకు తెలిపినా కమిటీ మాటలను పెడచెవిన పెడుతూ ఇష్టం వచ్చినట్లు యూరియా బస్తాలతో పత్తి కొనుగోలు చేస్తుంది. ఇంత జరిగినా వ్యవసాయ మార్కెట్ నిద్ర వ్యవస్థలో ఉందని రైతులు మండిపడుతున్నారు. వ్యవసాయ మార్కెట్ అధికారులకు పత్తి మిల్లులతో ఉన్న సంబంధం ఏమిటో తెలిస్తేనే

పరకాల వ్యవసాయ మార్కెట్ పూర్వ వైభవం సంతరించుకుంటుందని పేర్కొంటున్నారు. మిల్లు యజమాన్యం సౌకర్యాలు కల్పించకుండా హైవేపైనే లేబర్ నివాసాలు ఏర్పాటు చేయడం వల్ల ఉపాధి కోసం వచ్చిన ఓ మహిళ కారు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన స్థానికులను కలిచివేసింది.

యూరియా బస్తాలతో కొనుగోలు చేయొద్దు

- ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.

గ్రామాలలో మిల్లుల యజమానులు దళారులను ఏర్పాటు చేసుకొని పత్తి మిల్లుల బస్తాలతో కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది. అలా కొనే వారిపై చర్యలు తీసుకుంటాం. దాడువాయిల కన్నుగప్పి కొంటున్నారు. బస్తాలతో పత్తి కొంటున్న జిన్నింగ్ మిల్లు యజమానులపై చర్యలు తప్పవు.

ఎలాంటి జీవో లేదు

జీవన్, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ.

బస్తాలతో కొనుగోలు చేయొద్దు అనేది అనుకుంటున్నాం, కానీ దానికి ఎటువంటి జీవో లేదని, మిల్లులు బస్తాలతో కొనవచ్చని తెలిపారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఎల్ఆర్ఎస్ ప్లాట్ల కార్యక్రమంపై
అధికారులకు శిక్షణ

దుగ్గొండి, అక్షర దర్బార్ : ఎల్ఆర్ఎస్ ప్లాట్ల రెగ్యులరైజేషన్ కార్యక్రమం పట్ల దుగ్గొండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ దుగ్గొండి మండలంలోని గ్రామాల్లో ఎల్ ఆర్ ఎస్ ప్లాట్ లను పరిశీలించి రెగ్యులర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టీంలో ఇరిగేషన్ ఏఈ సుష్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని వివరించారు.మొదటగా చాపలబండ గ్రామంలో సర్వే ప్రారంభం చేస్తామని చెప్పారు. మండలంలోని చలపర్తి, చాపలబండ, తొగర్రాయి, దుగ్గొండి,గిర్నిబావి, మధిర మందపల్లి, మల్లంపల్లి,మహమ్మదాపురం,మందపల్లి, నాచినపల్లి,తిమ్మంపేట గ్రామాల్లో మొత్తం 1414 అప్లికేషన్లు ఉన్నాయని అవి గ్రామాల వారిగా పరిశీలిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ, బోరింగ్స్ రిపేర్ పట్ల శిక్షణ...

మిషన్ భగీరథ, బోరింగ్ రిపేర్ల పట్ల దుగ్గొండి మండలం పరిధిలోని మల్టీపర్పస్ వర్కర్లకు ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం వాటికి నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తికాగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, మిషన్ భగీరథ డిఈ మంగ్య నాయక్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మండల పంచాయత్ అధికారి శ్రీధర్ గౌడ్ ,మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన
తొర్రూరు నూతన డీఎస్పీ

అక్షర దర్బార్,తొర్రూరు: తొర్రూరు నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన టీ.కృష్ణ కిషోర్ సోమవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ డీఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఈయన వనపర్తి డీఎస్పీగా విధులు నిర్వహించారు.

ఎస్పీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఎస్పీ

నిరుపయోగంగా
క్రీడా ప్రాంగణాలు

- పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న మైదానాలు
- వెక్కిరిస్తున్న బోర్డులు
- లక్షల ప్రజాధనం వృధా

అక్షర దర్బార్, శాయంపేట : గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నేడు నిరుపయోగంగా మారి క్రీడాకారులను వెక్కిరిస్తున్నాయి.. గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన స్థలాలను గుర్తించాలని గత ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఉన్నత అధికారుల మెప్పు పొందేందుకు కొందరు అధికారులు పడరాని పాట్లుపడ్డారు. రెండేళ్ల క్రితం గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణానికి అణువుగా ఉన్నా లేకున్నా ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ నాలుగు ఇనుప స్తంభాలు నాటి దానినే క్రీడా ప్రాంగణంగా ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. తర్వాత వాటి నిర్వహణ గాలికొదిలేయడంతో నేడు అవి పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం క్రీడల కోసం కేటాయించిన కిట్లన్నీ బీరువాల్లో భద్రంగా దాచినట్టు సమాచారం. సౌకర్యాల లేమితో గ్రామీణ ప్రాంత యువకులు, విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాలను శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కనిపించని స్పెషల్ అధికారులు

శాయంపేట మండలంలోని వాగు అవతల ఉన్న గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు రావడంలేదని, పనులను పరిశీలించాల్సిన ప్రత్యేక అధికారులు పల్లెల్లో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ ఎవరో తెలియదని గ్రామస్తులు చెప్పడం గమనార్హం..

'మేడిగడ్డ' భూసేకరణలో అన్యాయం

జస్టిస్ ఘోష్ కమిషన్ కు మహారాష్ట్ర రైతుల ఫిర్యాదు

మాట్లాడుతున్న మహారాష్ట్ర రైతులు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణంలో భూసేకరణలో సైతం తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేసిందని మహారాష్ట్ర గడిచిరోల్ జిల్లా సిరోంచ తాలూకా గ్రామాల ప్రజలు జస్టిస్ ఘోష్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు సోమవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ బ్యాక్ వాటర్ తో తమ ప్రాంతంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంతో సుమారు 500 ఎకరాల పంట నష్టం జరుగుతుందని గతంలో ప్రభుత్వం తమకు పరిహారం అందిస్తామని చెప్పి మొండిచేయి చూపించారని వారు ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణం తో తాము పంటలు వేసుకోలేక నష్ట పరిహారం మందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు కమిషన్ను ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. తమకు నష్టపరిహారం అందించే వరకు మేడిగడ్డ ప్రాజెక్టు పునర్ నిర్మాణ పనులు జరగనివ్వమని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి తమకు వెంటనే భూ నిర్వాసితుల చట్టం ప్రకారం నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రకు సంబంధించిన మేడిగడ్డ భూనిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

- నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. సన్న, దొడ్డ రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతోనూ కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగ పద్మజ, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.



శంకరయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నిబద్ధతకు మారుపేరు
శంకరయ్య సార్

అక్షర దర్బార్, మహదేవపూర్: వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేసే ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పిన వ్యక్తి శంకరయ్య సార్ అని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. మహదేవపూర్ ఎంఈఓ గా మండలంలోని బొమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న శంకరయ్య సోమవారం పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్లు శంకరయ్య సేవలను కొనియాడారు.

ఇసుక దొంగలపై కొరడా!

డంపింగ్ చేస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు

ఓనర్, డ్రైవర్ పై కేసులు నమోదు

'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షర దర్బార్, కాటారం : కాటారం మండలంలోని విలాసాగర్ పరిధిలో గల మానేరులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక దొంగలపై పోలీస్ శాఖ కొరడా ఝులిపిస్తోంది. 'అక్షరదర్బార్' పత్రికలో ఈనెల 21వ తేదీన 'అర్ధరాత్రి ఇసుక దొంగలు' అనే శీర్షికతో కథనం వెలువడగా సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టారు. ఇసుక దొంగలపై నిఘా ఉంచిన పోలీసులు వారి కదలికలపై ఎప్పటికప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఆరా తీస్తున్నారు. ఈ నేపథ్యంలో విలాసాగర్ గ్రామంలో సోమవారం పోలీసులు దాడులు నిర్వహించగా ఇసుక డంపులతో పాటు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పేర్కొన్నారు.

కొత్త భవనంలోకి ఏపీజీవీబీ బ్యాంకు

అక్షర దర్బార్ సంగెం : మండల కేంద్రంలో ఉన్న ఏపీజీవీబీ సంగెం శాఖ బ్రాంచిని నూతన భవనంలోకి మార్చారు. ఈ సందర్భంగా జీఎం, అండ్ ఆర్ ఎంజీ ఎస్పీ చైతన్యకుమార్ మాట్లాడుతూ మా బ్యాంకు రైతులకు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ నాగ మల్లేశ్వర్,సీనియర్ మేనేజర్ వెంకటా చారి,బ్రాంచ్ మేనేజర్ సుల్తాన్ వెంకయ్య, రాకేష్,విష్ణు వర్ధన్,ఏపీఎం కిషన్,అనిల్ కుమార్ యూనియన్ బ్యాంకు మేనేజర్,మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, మాజీ ఎంపీటీసీ మెట్టిపల్లి మల్లయ్య , మహిళా సంఘాల సభ్యులు,బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న చైతన్య కుమార్

ఎమ్మెల్యే మురళి నాయక్ నివాళి

అక్షర దర్బార్/కేస ముద్రం : కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి వెంకటయ్య అనారో గ్యంతో సోమవారం నాడు మృతి చెందారు.దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్,డిసిసి ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డిలు హుటాహుటిన వెంకటయ్య ఇంటికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాధితుడి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సారయ్య,బండారు దయాకర్,నూకల వెంక టేశ్వర్లు,తండ వెంకన్న, కందాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

నేడు బుగులోని జాతర వేలం

అక్షర దర్బార్,రేగొండ : శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర వేలం పాటలు మంగళవారం నిర్వహించనున్నట్లు బుగులోని జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ రొంటాల వెంకట స్వామి తెలిపారు.వచ్చే నెల 14 వ తేది నుండి 18 వ తేది వరకు 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగే జాతరలో కొబ్బరికాయలు,లడ్డు పులిహోర,పుట్నాలు పేలాలు అమ్ముకొను టకు వేలం పాటలు జరుపనున్నట్లు తెలిపారు. తిరుమలగిరి గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు ఈ వేలం పాటలు నిర్వహిస్తామని అన్నారు. కొబ్బరికాయలు అమ్ముకొనుటకు 50,000 రూపాయలు, లడ్డు, ప్రసాదం అమ్ముకొనుటకు 50,000, పుట్నాలు, పేలాలు అమ్ముకొను టకు 3000 రూపాయలు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంపా టలో పాల్గొనాలని చైర్మన్ వెంకటస్వామి అన్నారు.

హామీలను అమలు చేయాలి

ఉద్యమకారుల కమిటి జిల్లా కన్వీనర్ జోగుల సమ్మయ్య

అక్షర దర్బార్, భూపాలపల్లి: అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమ కారుల కమిటి జయశంకర్ జిల్లా కన్వీనర్ జోగుల సమ్మన్న డిమాండు చేసారు.... ఆరు గ్యారెంటిల్లో భాగంగా ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల నగదు, రూ.25,000 ల పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు... తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో 25శాతం వాటా కల్పించాలని , ఉద్యమ కళాకారులకు ఉద్యమ కళాశారథిలో ఉద్యోగాలు కల్పించాలని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని , ఉద్యమకారుల కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం, రవాణా సౌకర్యం కల్పించా లని.. ఇందిరమ్మ కమిటీలో ఉద్యమకారులకు స్థానం కల్పించాలని... తెలంగాణ ఉద్యమకా రుల సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి 10వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టాలని వారన్నారు... ఈ కార్యక్రమంలో పైడిపల్లి రమేష్,గీస సంపత్ కుమార్,బాబర్ పాషా,మద్దెల విజయ్ తదిత రులు పాల్గొన్నారు

26వ సారి రక్తదానం చేసిన రాజశేఖర్

అభినందించిన ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్

రాజశేఖర్ ను అభినందిస్తున్న డీసీపీ

నర్సంపేట అక్షర దర్బార్ : పోలీస్ అమరవీ రుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని నర్సంపేట డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సిటిజన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరం లో నర్సంపేట కు చెందిన ఏ.యస్.ఆర్.సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహ కుడు ఎర్రబోయిన రాజశేఖర్ 26 వ సారి రక్తదానం చేశారు. వీరిని వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, ఏ.సి.పి కిరణ్ కుమార్అభినం దించారు. అనంతరం డి.సి.పి రవీందర్ మాట్లాడుతూ, రక్తదానం మరొకరికి ప్రాణ దానమని అన్నారు. కార్యక్రమంలో ఏసిపి కిరణ్ కుమార్, టౌన్ సిఐ రమణమూర్తి, చంద్రమో హన్, సాయిరాం, ఎస్.ఐ లు రవికుమార్, మహేందర్, రాజేష్ వెంకటేశ్వర్లు, రఘుపతి, డివిజన్ పోలీసులు రాజు, రమేష్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

నర్సంపేట పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

నర్సంపేట లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

రక్తదానం చేస్తున్న డీసీపీ

నర్సంపేట అక్షర దర్బార్ స్థానిక సిటిజన్స్ క్లబ్ లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా నర్సంపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్, టౌన్ సిఐ రమణమూర్తి . రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర నాయకుడు ఆబోతు రాజు యాదవ్ మాట్లాడుతూ, స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేసినందుకు యువజన సంఘాల సమైక్య తరఫున, బీసీ పవర్ తరఫున రక్తదానం చేసిన దాతలకు శుభాకాం క్షలు తెలియజేస్తూ... ఇలా స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడానికి ముందుకు రావాలని.. రక్తదానంపై అవగాహన కల్పించి యువతలో రక్తదానం చేసేందుకు చైతన్యం తీసుకురావాలని రాజు యాదవ్ అన్నారు... ఈ కార్యక్రమంలో బిసి పవర్ నియోజకవర్గ అధ్యక్షులు బాల్నే సుభాష్,యువజన సంఘాల నర్సంపేట బాధ్యు లుతండా రమేష్ యాదవ్, రక్తదానం చేసి... డిసిపి చేతుల మీదుగా సర్టిఫికెట్ పొందినారు. ఈ కార్యక్రమంలో బిసి పవర్ రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్, ఇండియన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు బైరె మురళి, బైరె కృష్ణ, గౌతం పాండే, నల్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

హామీలను నెరవేర్చాలి

అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు గట్టికొప్పుల రవి

అక్షర దర్బార్, నర్సంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలలో రైతు పండించిన వరి పంట క్వింటాకు 500 బోనస్ కలిపి ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గట్టి కొప్పుల రవి కోరారు సోమవారం నర్సంపేట తహశీల్దార్ కార్యా లయంలో తహశీల్దార్ విశ్వప్రసాద్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గట్టి కొప్పుల రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా 50 శాతం అమలు కానీ రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని కోరారు. రైతు పండించిన పంటలను మధ్యదళారీల ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ చే కొనుగోలు చేయాలని, దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ నాయకులు ధార లింగన్న, జవహర్లాల్ ,మనోహర చారి, సుధాకర్, కట్టన్న, నరేష్ వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా పార్కింగు చేసిన ద్విచక్రవాహనాలు

మందుబాబులకు అడ్డాగా పాత మున్సిపల్ కార్యాలయం

సాయంత్రం అయితే అక్కడే తిష్ట

వాహనాలన్నీ అక్కడే పార్కింగ్

పట్టించుకోని అధికారులు..

అక్షర దర్బార్, పరకాల : పరకాల నడిబొడ్డున పాత మున్సిపాలిటీ కార్యాలయం గత కొన్ని నెలలుగా ద్విచక్ర వాహనాలకు అడ్డగా మారింది. గత కొన్ని నెలల క్రితం ఎన్నికలకు ముందు కొత్త మున్సిపా లిటీ కార్యాలయానికి తరలించారు. అప్పటినుండి పాత మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో మందుబాబులకు, ద్విచక్రవాహనాలకు అడ్డాగా మారిపోయింది. సాయంత్రం వేళలో మున్సిపాలిటీ కార్యాలయాన్ని మందుబాబులు అడ్డాగా ఏర్పాటు చేసుకొ ని మందు తాగుతూ విందు చేసుకుంటున్న సంఘటనలు కనపడుతు న్నాయి. మందు బాబులను నియంత్రించాల్సిన ఉన్నతాధికారులు అ టువైపు చూడడంలేదని పరకాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.